


మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA


| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 68 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | బుధవారం 05-08-2026 |
|---|---|---|---|---|---|


# అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్...

# ప్రాజెక్టు..!!


**ఆ ల్యాండ్స్‌ను మానిటైజ్ చేస్తాం..**

**ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల**



- అమరావతిలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు
- క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించాం.. 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తాం
- పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్...హెచ్ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయింది
- అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా..
- రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశా...
- సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుంది
- ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుంది
- స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసింది..ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చాం
- ఏపీ వన్ అనే యాప్‌ను సిద్ధం చేస్తున్నాం..ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నాం
- పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నాం...
- పీ3 దేశానికి సంపద తెచ్చింది.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నాం...
- ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోంది..లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తుంది
- లీడర్ షిప్ అనేది ప్రతి పార్టీలో అవసరం.. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుంది..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2లో




**అమరావతి :** అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అమరావతి ల్యాండ్స్ అన్ని మానిటైజ్ చేస్తామని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. అమరావతిలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించామని వెల్లడించారు. 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని ఉద్ఘాటించారు. హెచ్ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని గణాంకాల గురించి



# నా భర్త బతికే ఉన్నాడు

**సుప్రీంలో హెబియస్ కార్పస్ పిటిషన్ వేసిన సెయిలర్ భార్య**

తన భర్త బతికే ఉన్నారంటూ మర్చంట్ నేవీ కెప్టెన్ ఆశిష్ కుమార్ భార్య సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన్ను కోర్టు ముందుకు తీసుకువచ్చేలా హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఒమన్ తీరంలో నౌకపై జరిగిన దాడిలో ఆశిశ్ మరణించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. బిహార్‌లోని బెట్టియాకు చెందిన ఆశిశ్ కుమార్.. ఒమన్ తీరంలో స్కైలైట్ చమురు ట్యాంకర్‌పై జరిగిన డ్రోన్ దాడిలో మరణించినట్లు ఇప్పటి వరకు భావిస్తున్నారు. పశ్చిమాసియా ఘర్షణలు ప్రారంభమైన సమయంలో మార్చిలో ఆ దాడి జరిగింది. అప్పుడు నౌకలో 10 మంది భారత నావికులు ఉన్నారని ఒమన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. అయితే వారిలో 8 మందిని రక్షించామని, ఇంజిన్ రూమ్‌లో ఉన్న కెప్టెన్ కుమార్ , మరో సిబ్బంది దలిప్ గల్లంతయ్యారని తెలిపింది. మార్చి నాలుగున కెప్టెన్ రూమ్‌లో కాలిన శరీర అవయవాలను ఒమనీ తీర రక్షణ సిబ్బంది గుర్తించినట్లు వెల్లడైంది. కెప్టెన్ రూమ్‌లోకి ఇంకెవరూ ప్రవేశించలేదని, అవి కుమార్‌వే కావొచ్చని అప్పుడు ఎంబసీ పేర్కొంది. అయితే ఆ వాదనలను కుమార్ కుటుంబం అంగీకరించడం లేదు. ఆయన సోదరుడు డీఎన్ఏ టెస్టింగ్ నమూనాలు ఇచ్చినా అవి సరిపోలలేదని పేర్కొన్నారు. మరోవైపు ఆశిశ్‌ను విడుదల చేయాలంటే రూ.20 లక్షలు చెల్లించాలంటూ అంతర్జాతీయ నంబర్ నుంచి కాల్ వచ్చిందని చెప్తున్నారు. ఈ క్రమంలోనే కెప్టెన్ భార్య సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన భర్త ప్రాణాలతోనే ఉన్నాడని, విదేశీయుల చేతిలో బందీగా ఉన్నాడని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. తన భర్త

..2వ పేజీలో



## మెగా డీఎస్సీపై సీబీఐ విచారణకు

# ఏపీ హైకోర్టు నిరాకరణ

- ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది
- స్పోర్ట్స్ కోటాతో నష్టపోయిన అభ్యర్థులు నేరుగా కోర్టుకు ఎందుకు రావట్లేదు
- కోర్టును ఆశ్రయించేందుకు భయపడుతున్నారన్న పిటిషనర్ వాదనలతో ఏకీభవించలేం
- రాజకీయ ప్రయోజనాల కోసం పిల్‌ను అనుమతిస్తే.. దాని ఉద్దేశం దెబ్బతింటుంది

2

## E20 పెట్రోల్ పాలసీపై పార్లమెంట్‌లో

# కేంద్ర స్పష్టత..

దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఎథనాల్ మిశ్రమాన్ని ఉపయోగించే E20 పెట్రోల్ పాలసీ అమలుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక స్పష్టత ఇచ్చింది. E20 ఇంధన వినియోగం, పాత వాహనాల భద్రత, చేకూరే ప్రయోజనాలను వివరించింది.






## ప్రధాని మోదీతో నితీశ్ కుమార్ భేటీ..

# బాంకీపూర్ ఓటమిపై చర్చ..!

**ఎన్డీయే తదుపరి కార్యాచరణ వంటి అంశాలపై చర్చలు**

**ఏయే అంశాలపై చర్చించారనే విషయంపై**

**ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు**

2 లో

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, రాజ్యసభ ఎంపీ నితీశ్ కుమార్ భేటీ అయ్యారు. పార్లమెంట్ హౌస్‌లోని ప్రధాని కార్యాలయంలో ఇవాళ (మంగళవారం) మోదీ, నితీశ్ సమావేశమయ్యారు. బిహార్‌లోని బాంకీపూర్ అసెంబ్లీ స్థానంలో బీజేపీ ఓటమి పాలైన తర్వాత మోదీని జేడీయూ అధినేత నితీశ్ తొలిసారిగా కలిశారు. దీంతో వీరిద్దరి భేటీపై ఆసక్తి నెలకొంది. ఈ సమావేశంలో బాంకీపూర్ సీటు కోల్పోవడం, ఓటమికి గల కారణాలు, ఎన్డీయే తదుపరి కార్యాచరణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో నితీశ్‌తో పాటు జేడీయూ నాయకుడు, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, రాజ్యసభ ఎంపీ సంజయ్ కుమార్ ఝా పాల్గొన్నారు. మరోవైపు, వీరి భేటీకి సంబంధించిన సమాచారాన్ని ప్రధాన మంత్రి కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అయితే, ఈ

## ఇజ్రాయెల్‌కున్న గొప్ప స్నేహితుల్లో...

# మోదీ ఒకరు...!!

**భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం**

- ప్రపంచ వేదికపై ఇజ్రాయెల్‌కు బలమైన మద్దతు అందిస్తున్న దేశాల్లో భారత్ కీలకమైనది
- ఇజ్రాయెల్ ఒంటరిగా ఉందనే ప్రచారం వాస్తవం కాదని నెతన్యాహు స్పష్టం
- పలు దేశాలతో ఇజ్రాయెల్ దౌత్య, ఆర్థిక, సాంకేతిక, భద్రతా రంగాల్లో సహకారం పెరుగుతోంది
- భారత్‌లో ఇజ్రాయెల్‌కు లభిస్తున్న ఆదరణ ఎంతో విలువైనది
- సన్నిహిత సంబంధాలు మరింత బలపడటంతో వ్యూహాత్మక సహకారం కూడా వేగంగా విస్తరిస్తోంది



భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇజ్రాయెల్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. తనకున్న అత్యంత సన్నిహిత మిత్రుల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఒకరు అని, భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు ప్రపంచ వేదికపై ఇజ్రాయెల్‌కు బలమైన మద్దతు అందిస్తున్న దేశాల్లో భారత్ కీలకమైనదని నెతన్యాహు చెప్పారు. ఇజ్రాయెల్ ఒంటరిగా ఉందనే ప్రచారం వాస్తవం కాదని నెతన్యాహు స్పష్టం చేశారు. భారత్‌తో పాటు పలు దేశాలతో ఇజ్రాయెల్ దౌత్య, ఆర్థిక, సాంకేతిక, భద్రతా రంగాల్లో సహకారం

..2లో..

## విదేశాలకు పారిపోయిన నేరస్థులపై భారత ప్రభుత్వం

# ఉక్కుపాదం

**భారీగా ఆస్తుల జప్తు, నిధుల రికవరీ**

- నేరస్థులకు చెందిన రూ. 17,874 కోట్ల విలువైన ఆస్తులను జప్తు
- దేశం విడిచి పారిపోయిన వారి కేసులకు సంబంధించి రూ. 18,762 కోట్లను తిరిగి రాబట్టారు
- ఇంటర్‌పోల్ ద్వారా జారీ చేసే రెడ్ కార్నర్ నోటీసుల సంఖ్యను భారత్ గణనీయంగా పెంచింది
- గడిచిన మూడేళ్లలో 501 రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది

ఢిల్లీ : విదేశాలకు పారిపోయిన నేరస్థులపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. 20




19 నుంచి 2026 మధ్య కాలంలో 36 దేశాల నుంచి మొత్తం 274 మంది పరారీలో ఉన్న నేరస్థులను భారత్‌కు తిరిగి తీసుకువచ్చినట్లు కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. వీరిలో

..2వ పేజీలో

# అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు..!!

**(మొదటిపేజి తరువాయి)**

అధికారులకు సీఎం వివరించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు.

**సూర్యలంక టూరిజం ప్రాంతంగా మారుతుంది..** సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పేస్ సిటీ, డ్రోన్‌ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ – ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

**పీపీపీ ఒక రియాలిటీ..** పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్‌జీ డిజిటలైజేషన్ పూర్తి అయిపోయిందని తెలిపారు. భారతదేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తి అవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గోల్డెన్ క్వార్డర్లేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు.

**పీ3 దేశానికి సంపద తెచ్చింది..** పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4 కింద 2లక్షల 40వేల మందికి హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్ చేంజర్ అవుతుందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాకారం అవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల లబ్ధిదారులకు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డిఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు.

**వ్యవసాయం నుంచి 34శాతం ఆదాయం..** ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షలు ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబందించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా సస్టెయిన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**లీడర్ బావుంటేనే అభివృద్ధి..** లీడర్ షిప్ అనేది ప్రతి పార్టీలో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుందని.. బాగోపోతే విధ్వంసం జరుగుతుందని తెలిపారు. ఈ రెండేళ్లలో తాను ఎంతో అభివృద్ధి చేశామని వెల్లడించారు. ఎన్నడూ లేనంతగా తాను కష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో బతికించుకోగలిగామని ఉద్ఘాటించారు. ప్రజలు 2024లో ఇచ్చిన విజ్ డమ్ ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాస్త్రంగా మారిందని తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా సహకరించారని.. ప్రజలు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు.

**ఉత్తరాంధ్రాను అభివృద్ధి చేస్తున్నాం..** ఉత్తరాంధ్ర అభివృద్ధికాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లడుతున్నారని అన్నారు. టెలిఫోన్ టవర్స్‌ను క్యాన్సర్ వస్తుందని చెప్పారన్నారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్ఫేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు.... దీనిపై చర్చ జరగాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందనేది టైం లైన్ పెట్టి చెపుతామని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో 49 ప్రాజెక్టుల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి పెడతే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇండియాలో అత్యంత ఫాస్టెస్ట్ గ్రోయింగ్ సిటీ విశాఖపట్నమని వివరించారు.

**గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైంది..** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పరోక్షంగా సీఎం చంద్రబాబు సెటైర్లు వేశారు. ఏపీలో కొంతమంది రాజకీయ నాయకులు పీపీపీ మోడ్‌లో ప్రాజెక్టులు వద్దని చెబుతున్నారని అన్నారు. కానీ ఇదే నేతలు భోగాపురం ఎయిర్‌పోర్ట్ తామే చేశామని చెబుతారని విమర్శించారు. భోగాపురం విమానాశ్రయం మరి పీపీపీ మోడ్‌లోనే కదా నిర్మించిందని ప్రశ్నించారు. ═+ూ ద్వారా సీసీటీవీల నుంచి అన్నింటిని మానిటర్ చేస్తున్నామని తెలిపారు. గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైందని సెటైర్లు గుప్పించారు.

**ఆర్టీజీఎస్‌ను సర్వనాశనం చేశారు..** సీసీటీవీ ఫుటేజ్ సమీపంలో నేరాలు చేసి గొడ్డలి పార్టీ నేతలు దొరికి పోతున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. 2019 నుంచి 2024 వరకు చివరకు ఆర్టీజీఎస్‌ను కూడా సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వ్యవస్థలు అన్నింటిని సర్వనాశనం చేశారని ఆగ్రహించారు. ణవటఱఫ్ ఫైనాన్స్‌ను కూడా 2026 వరకు వాడాల్సిన మొత్తాన్ని 2024కి వైసీపీ హయాంలో వాడారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో డెఫిసిట్ ఫైనాన్స్‌ను ముందుగానే వాడేశారని తెలిపారు. ఏజెన్సీలో శాటిలైట్, తర్వాత డ్రోన్ , ఆ తర్వాత మనుషులను పంపారని ప్రస్తావించారు. గొడ్డల పార్టీ నేతల నేరాలు అడ్డుకుంటున్నామని.. ఇప్పుడు వారు విలవిలలాడిపోతున్నారని విమర్శించారు. లక్ష కోట్లు రూపాయలు రైల్వే, రోడ్లు విషయంలో ఖర్చు చేస్తున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్‌కున్న గొప్ప స్నేహితుల్లో
# మోదీ ఒకరు...!!

**(మొదటిపేజి తరువాయి)** పెరుగుతోందని చెప్పారు. ఇక, భారత్‌లో ఇజ్రాయెల్‌కు లభిస్తున్న ఆదరణ ఎంతో విలువైనదని ఆయన అన్నారు. భారత్–ఇజ్రాయెల్ మధ్య రక్షణ, వ్యవసాయం, సాంకేతికత, సైబర్ భద్రత, ఆవిష్కరణలు వంటి అనేక రంగాల్లో ఇప్పటికే బలమైన భాగస్వామ్యం కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో ఇరు దేశాల నాయకుల మధ్య సన్నిహిత సంబంధాలు మరింత బలపడటంతో వ్యూహాత్మక సహకారం కూడా వేగంగా విస్తరిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని మోదీ, ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లి పలు కీలక ఒప్పందాలు చేసుకున్న సంగతి తెలిసిందే.

## ప్రధాని మోదీతో నితీశ్ కుమార్ భేటీ..
# బాంకీపూర్ ఓటమిపై చర్చ..!

**(మొదటిపేజి తరువాయి)** సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే విషయంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా, బీజేపీ కంచుకోటగా ఉన్న బాంకీపూర్ అసెంబ్లీ స్థానాన్ని జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ కైవసం చేసుకున్నారు. నిన్న (సోమవారం) వెలువడిన ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాను ఆయన 19,324 ఓట్ల తేడాతో ఓడించారు. ప్రశాంత్ కిషోర్‌కు 64,151 ఓట్లు రాగా.. నీరజ్ కుమార్‌కు 44,827 ఓట్లు వచ్చాయి. బాంకీపూర్ ఎమ్మెల్యేగా ఉన్న నితిన్ నబీన్.. రాజ్యసభకు ఎన్నిక, బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో బాంకీపూర్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రశాంత్ కిషోర్ విజయ బావుటా ఎగరవేశారు.

# నా భర్త బతికే ఉన్నాడు

**(మొదటిపేజి తరువాయి)** ఎక్కడున్నాడో గుర్తించి, కోర్టు ముందు ప్రవేశపెట్టేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరారు. కెప్టెన్ రూమ్‌లో గుర్తించిన అవశేషాలు ఆశిశ్ కావని ఒమన్‌లోని రాయబార కార్యాలయం మార్చి 15న సమాచారం ఇచ్చిందని ఆ పిటిషన్‌లో ఆమె పేర్కొంది.

## మెగా డీఎస్సీపై సీబీఐ విచారణకు...
# ఏపీ హైకోర్టు నిరాకరణ

**ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది**

**స్పోర్ట్స్ కోటాతో నష్టపోయిన అభ్యర్థులు నేరుగా కోర్టుకు ఎందుకు రావట్లేదు**

**కోర్టును ఆశ్రయించేందుకు భయపడుతున్నారన్న పిటిషనర్ వాదనలతో ఏకీభవించలేం**

**రాజకీయ ప్రయోజనాల కోసం పిల్‌ను అనుమతిస్తే.. దాని ఉద్దేశం దెబ్బతింటుంది**

**అమరావతి:** మెగా డీఎస్సీపై సీబీఐ విచారణకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. డీఎస్సీపై సీబీఐ విచారణ జరిపించాలంటూ వైకాపా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి పిల్ దాఖలు చేశారు. దీనిపై



ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. స్పోర్ట్స్ కోటాతో నష్టపోయిన అభ్యర్థులు నేరుగా కోర్టుకు ఎందుకు రావట్లేదని న్యాయస్థానం ప్రశ్నించింది. కోర్టును ఆశ్రయించేందుకు భయపడుతున్నారన్న పిటిషనర్ వాదనలతో ఏకీభవించలేమని తెలిపింది. రాజకీయ ప్రయోజనాల కోసం పిల్‌ను అనుమతిస్తే.. దాని ఉద్దేశం దెబ్బ తింటుందని కోర్టు వ్యాఖ్యానించింది.

# విదేశాలకు పారిపోయిన నేరస్థులపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం

**(మొదటిపేజి తరువాయి)** ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, ఆర్థిక, మత్తుపదార్థాల (నార్కోటిక్స్) నేరస్థులతో పాటు హత్య, అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసులు నమోదైన నిందితులు ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో సమగ్రమైన, సాంకేతికతతో కూడిన నిఘా వ్యవస్థ ద్వారా ఈ విజయాన్ని సాధించినట్లు హోమ్ మంత్రిత్వ శాఖ పేర్కొంది.


**భారీగా ఆస్తుల జప్తు, నిధుల రికవరీ...** నేరస్థులను రప్పించడమే కాకుండా, వారి అక్రమ ఆస్తులపై కూడా ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంది. పీఎంఎల్ఏ చట్టం ద్వారా 2019 – 2026 మధ్యకాలంలో పరారీలో ఉన్న నేరస్థులకు చెందిన రూ. 17,874 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఆర్థిక నేరాలకు పాల్పడి దేశం విడిచి పారిపోయిన వారి కేసులకు సంబంధించి రూ. 18,762 కోట్లను తిరిగి రాబట్టారు. విదేశాల్లో దాక్కున్న నేరస్థుల వేటలో భాగంగా ఇంటర్‌పోల్ ద్వారా జారీ చేసే రెడ్ కార్నర్ నోటీసుల సంఖ్యను భారత్ గణనీయంగా పెంచింది. గడిచిన మూడేళ్లలో 501 రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది.

# E20 పెట్రోల్ పాలసీపై పార్లమెంట్‌లో కేంద్ర స్పష్టత..

**దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఎథనాల్ మిశ్రమాన్ని ఉపయోగించే E20 పెట్రోల్ పాలసీ అమలుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక స్పష్టత ఇచ్చింది. E20 ఇంధన వినియోగం, పాత వాహనాల భద్రత, చేకూరే ప్రయోజనాలను వివరించింది.**

**ఢిల్లీ :** దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఎథనాల్ మిశ్రమాన్ని ఉపయోగించే జు20 పెట్రోల్ పాలసీ అమలుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక స్పష్టత ఇచ్చింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ అడిగిన ప్రశ్నకు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జు20 ఇంధన వినియోగం, పాత వాహనాల భద్రత, దీని వల్ల చేకూరే ప్రయోజనాలను కేంద్రం సమగ్రంగా వివరించింది.

**E20 ఇంధన పాలసీ లక్ష్యాలు...** దేశవ్యాప్తంగా E20 పెట్రోల్ వినియోగాన్ని దశలవారీగా వేగవంతం చేస్తున్నామని, ఈ




పాలసీ ద్వారా ప్రధానంగా మూడు ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ముడి చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం దీని ప్రధాన లక్ష్యమని చెప్పింది. చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు అదనపు మార్కెట్ అవకాశాలు కల్పించడం ద్వారా రైతులకు మెరుగైన మద్దతు ధర, అదనపు ఆదాయం అందుతుందని వెల్లడించింది. ఇంధనంలో ఎథనాల్ కలపడం వల్ల కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గి, పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొంది.

## సంపాదకీయం

# అహంకారానికి అంతం పతనమే..

**విజయ్‌పై ఎంకే స్టాలిన్ తీవ్ర విమర్శలు..**

**త్రిషపై అభ్యంతకర వ్యాఖ్యల కేసులో డీఎంకే నేత, ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.**

త్రిషపై అభ్యంతకర వ్యాఖ్యల కేసులో డీఎంకే నేత, ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్




ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అహంకారం చివరికి పతనానికే దారి తీస్తుందని ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. ఉదయనిధి అరెస్టు చట్టపరమైన చర్య కాదని, కావేరి జలాల సమస్య నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు చేసిన రాజకీయ ప్రయత్నమని స్టాలిన్ ఆరోపించారు. ప్రభుత్వ అహంకారం ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని, అలాంటి ధోరణి పతనాన్ని మరింత వేగవంతం చేస్తుందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశానికి ఒక రోజు ముందు ఈ అరెస్టు జరగడం, ప్రతిపక్ష నాయకుడిని అసెంబ్లీకి దూరంగా ఉంచే ప్రయత్నమేనన్నారు. రాజకీయ విమర్శకులు, ప్రతిపక్ష నాయకులు, విద్యార్థులు, రైతులు, నిరసనకారుల గొంతు నొక్కడానికి టీవీకే ప్రభుత్వం పదేపదే అరెస్టులను ఉపయోగిస్తోందని డీఎంకే నాయకులు ఆరోపించారు (ఖఙస్త్ఝుఖఱఅఙస్త్రఅ ౕఖశ్రీఅఅ ాతీతీవర్). త్రిషపై అసభ్యకర వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో నమోదైన కేసులో ఉదయనిధి స్టాలిన్‌ను చెన్నైలోని ఆయన నివాసం నుంచి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణకు తరలించారు. ఈ చర్య తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది.

## 2030 నాటికి 1.9 ట్రిలియన్ డాలర్లకు
# భారత ప్రైవేట్ వినియోగ రంగం!

**భారత్‌లో ప్రైవేట్ వినియోగం 2030 నాటికి రూ. 160 లక్షల కోట్లకు పైగా చేరుకోనుందని FICCI- డిలాయిట్ సంయుక్త నివేదిక వెల్లడించింది. పెరుగుతున్న ప్రజల తలసరి ఆదాయం, శరవేగంగా జరుగుతున్న డిజిటల్ మార్పుల విప్లవంతో ఇది సాధ్యమౌతుందని తెలిపింది.**




**ఢిల్లీ :** పెరుగుతున్న ప్రజల తలసరి ఆదాయం, శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ, విస్తరిస్తున్న మధ్యతరగతి వర్గం, ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్‌లో ప్రైవేట్ వినియోగం 2030 నాటికి దాదాపు 1.9 ట్రిలియన్ డాలర్లకు (రూ.160 లక్షల కోట్లకు పైగా) చేరుకోనుందని FICCI, డెలాయిట్ సంయుక్త నివేదిక వెల్లడించింది. ఇవాళ (మంగళవారం) ఢిల్లీలో జరిగిన »FICCI MASSMERIZE 2026' ప్రారంభ సదస్సులో ఈ అధ్యయన నివేదికను విడుదల చేశారు. 2025 నాటికి దేశంలో 100 కోట్లకు పైగా ఇంటర్నెట్ చందాదారులు ఉండటంతో పాటు, 3.6 ట్రిలియన్ డాలర్ల విలువైన 2,280 కోట్ల (228 బిలియన్) యూపీఐ (UPI) లావాదేవీలు జరగడం ఈ వేగవంతమైన వృద్ధికి బలమైన ప్రాతిపదికగా నిలిచాయని నివేదిక పేర్కొంది.

**మారిన భారతీయ వినియోగదారుల ఆలోచనా విధానం...** భారతీయ వినియోగదారులు కేవలం వస్తువు ధర ఆధారంగా కాకుండా నాణ్యత, ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, పర్యావరణ పరిరక్షణ ప్రాతిపదికగా ఉత్పత్తులను ఎంచుకుంటున్నారని నివేదిక స్పష్టం చేసింది. FMCG, రిటైల్, ఈ–కామర్స్ రంగాల కంపెనీలు ఈ అవకాశాలను అందుకునేందుకు నాణ్యత, వినియోగదారుల హక్కులు, డిజిటల్ కామర్స్, డేటా సెక్యూరిటీ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని పేర్కొంది.

# శ్రీవారి భక్తులకు బిగ్ అలర్ట్..

**ఈ విషయం తెలియకుండా వెళ్తే.. దర్శనం కష్టమే!**

**శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేశస్థానం కీలక సూచనలు చేసింది. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో 9 రోజుల పాటు ఈ ఆర్జిత సేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ విషయాన్ని గుర్తించి భక్తులకు అధికారులకు సహకరించాలని టీటీడీ అధికారికంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.**



శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేశస్థానం కీలక సూచనలు చేసింది. తిరుమల క్షేత్రంలో త్వరలో శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయని తెలిపింది. సెప్టెంబర్ 15 నుండి 23వ తేదీ వరకు 9 రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది. ఈ బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలకు విచ్చేసే సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ, వేగవంతమైన సర్వదర్శనం కల్పించడమే లక్ష్యంగా పలు ఆర్జిత సేవలతో పాటు ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది.

**9 రోజుల పాటు రద్దయ్యే సేవలు ఇవే...** టీటీడీ ప్రకటన ప్రకారం.. సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో 9 రోజుల పాటు ఆర్జిత సేవలైన అష్టదళ పాదపద్మారాధన సేవ, తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవలు టీటీడీ రద్దు చేస్తున్నట్టు టీటీడీ పేర్కొంది. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలను కూడా రద్దు చేస్తున్నట్టు చెప్పుకొచ్చింది. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని.. దీని వల్ల దర్శనానికి ఆలస్యం అవ్వకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ పేర్కొంది. భక్తులందరూ ఈ విషయాలను గమనించి, అధికారులకు సహకరించాలని టీటీడీ కోరింది.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

**పోషకాహారం, రక్తహీనత నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం**

**పుట్లూరు** : పుట్లూరు మండలంలోని కంది కాపుల గ్రామం, పుట్లూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించి, వారి బరువును స్వయంగా తనిఖీ చేసి యాప్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. పిల్లలతో కాసేపు ముచ్చటిస్తూ బడి వాతావరణం, బోధన, టీచర్ల పనితీరు గురించి ఆరా తీశారు. అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ బరువు తక్కువగా, ఎత్తు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వారికి అవసరమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు గర్భిణీలు, చిన్నారుల్లో రక్తహీనత నివారణకు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. యాప్‌లో నమోదు చేసే వివరాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాలమ్మ, ఎంపీడీఓ అలివేలమ్మ తదితర అధికారులు పాల్గొన్నారు.







# సబ్సిడీ బియ్యం విక్రయాలు
# అభినందనీయం..

**నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలి : క్యాప్కో రాష్ట్ర చైర్మన్ జి. సురేష్ కుమార్**


**పుట్టపర్తి** : రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య, పేద ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక సబ్సిడీ బియ్యం విక్రయ కార్యక్రమం అభినం దనీయమని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) రాష్ట్ర చైర్మన్ జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్ ధరతో పోలిస్తే కిలోకు సుమారు రూ.10 తక్కువ ధరకు స్పెషల్ ఫైన్ బియ్యాన్ని ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి వ్యక్తికి 10 కిలోల చొప్పున అందించడం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాఖ వైస్ చైర్మన్ ఢిల్లీ రావు ఐఏఎస్, కమిషనర్ కె. కన్నబాబు ఐఏఎస్, డైరెక్టర్ శ్రీవాస్ న్యూ పూర్ అజయ్ కుమార్ ఐఏఎస్ చొరవతో ఈ కార్యక్రమం అమలులోకి రావడం ప్రశంసనీయమని అన్నారు. రానున్న రోజుల్లో కందిపప్పు, పామాయిల్ వంటి నిత్యావసర వస్తువులను కూడా తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ నిర్ణయం వినియోగదారులకు మరింత ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేక విక్రయ కేంద్రాల్లో బియ్యం నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టి ఎక్కడా కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బియ్యానికే పరిమితం కాకుండా పప్పుధాన్యాలు, వంట నూనెలు, ఇతర నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలపై కూడా సమర్థవంతమైన ధరల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచే వ్యాపారులు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక విక్రయ కౌంటర్లను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా ఈ పథకం సమర్థవంతంగా అందేలా చూడాలని కోరారు. వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు ప్రభుత్వం మరిన్ని సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జి. సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.




# పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు..

**ఎల్నినో నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోండి: పుట్లూరులో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**పుట్లూరు** : ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, ఎల్నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. మంగళవారం పుట్లూరు మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించిన కలెక్టర్, అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే ప్రజా ఫిర్యాదులను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని, ఒకే సమస్య కోసం ప్రజలను కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పుట్లూరు మండలం నుంచి జిల్లా కేంద్రంలోని పీజీఆర్ఎస్‌కు అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని, మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎల్నినో ప్రభావం నేపథ్యంలో ఏ రైతు కూడా నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా బోర్ల పరిస్థితిని, నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలు, ఏపీసీఎన్ఎఫ్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బాలమ్మ, ఎంపీడీవో అలివేలమ్మ, ఎంఈవో శ్రీదేవి, వ్యవసాయ శాఖ అధికారిణి కాత్యాయని, వెటర్నరీ డాక్టర్ సువర్ణ, డిప్యూటీ ఎంపీడీవోలు బాబా ఫక్రుద్దీన్, శివప్రసాద్, ఏపీఎం ఖలీం, ఏపీఓ తులసి ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.







# నూకల శాతం తగ్గించి.. క్యూ ఆర్ కోడ్‌తో...
# పారదర్శక బియ్యం పంపిణీ

**ఓడీసీ** : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ తెలిపారు. మంగళవారం ఓడీసీ మండలం కొండకమర్ల గ్రామంలోని ఎఫ్‌పీ షాప్, ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో పంపిణీ చేసిన బియ్యంలో 15 శాతం వరకు నూకలు ఉండేవని, ప్రస్తుతం బియ్యం నాణ్యతను మెరుగుపరిచేందుకు ఆ శాతాన్ని 10 శాతానికి తగ్గించినట్లు చెప్పారు. బియ్యం రవాణా, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసం ప్రతి 50 కిలోల బియ్యం సంచికి ప్రత్యేక క్యూ ఆర్ కోడ్‌ను కేటాయించినట్లు తెలిపారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద బియ్యం సంచులను స్వీకరించే సమయంలో క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే స్టాక్‌ను స్వీకరిస్తారని, అలాగే రేషన్ డీలర్లు కూడా మొబైల్ యాప్ ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన అనంతరమే లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుందని వివరించారు. కొత్త క్యూ ఆర్ కోడ్ విధానం అమలులో ప్రారంభ దశలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పంపిణీలో స్వల్ప జాప్యం జరుగుతున్న విషయాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బంది, పౌరసరఫరాల శాఖ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సాంకేతిక సమస్యల కారణంగా లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ బియ్యం పంపిణీ ఆలస్యం కాకుండా చూడాలని, తలెత్తుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి అర్హులైన ప్రతి కుటుంబానికి వేగంగా బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డీఎం రాజు నాయక్, పౌరసరఫరాల శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక వీఆర్వోలు పాల్గొన్నారు.







**ప్రజా సమస్యల పరిష్కారానికి ఆగస్టు 6 నుంచి 15 వరకు ప్రచార పాదయాత్రలు, సెప్టెంబర్ 1న ఢిల్లీ ముట్టడిని**

# విజయవంతం చేయాలి

**: సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్**

**కదిరి** : కదిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో సెప్టెంబర్ 1న చేపట్టనున్న ఢిల్లీ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్ర అభివృద్ధి సాధనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుంచి 15 వరకు ప్రచార పాదయాత్రలు నిర్వహించి, సెప్టెంబర్ 1న ఢిల్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సమస్యలను పక్కనబెట్టి కుల, మత, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొడుతూ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తోందని యం. వేమయ్య యాదవ్ విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడంతో పాటు కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. విద్య, ఉపాధి, మహిళల భద్రత, వెనుకబడిన వర్గాల సంక్షేమం వంటి అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక పథకం, పోలవరం నిర్మాణం, కడప ఉక్కు కర్మాగారం వంటి అంశాలపై కేంద్రాన్ని నిలదీయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. దేశ ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆగస్టు 6 నుంచి 15 వరకు జరిగే ప్రచార పాదయాత్రల్లో, సెప్టెంబర్ 1న ఢిల్లీ ముట్టడి కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఆశయాలు సేవాస్ఫూర్తిని**

# ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

**అనంతపురం** : శ్రీ మండలి వెంకటకృష్ణారావు గారి ఆశయాలు, సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, మండలి వెంకటకృష్ణా రావు గారి శత జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడు తూ....మండలి వెంకటకృష్ణ రావు గారు 1926 ఆగస్టు 4న కృష్ణాజిల్లా పల్లెవాడ గ్రామంలో జన్మించారన్నారు. చిన్ననాటి నుంచే గాంధీజీ సిద్ధాంతా లను ఆదర్శంగా తీసుకొని దేశభక్తి నిజాయితీ సేవాభావంతో ప్రజా జీవితంలో అడుగుపెట్టారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని అనంతరం ప్రజాసేవనే తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నారు. 1957లో లోక్ సభ సభ్యుడిగా 1972లో అవనిగడ్డ నియోజకవర్గం నుండి ఏకగ్రీవంగా శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. రాష్ట్ర మంత్రిగా, విద్య సాంస్కృతిక సాంఘిక సంక్షేమ, మత్స్య శాఖ వంటి కీలక శాఖలను సమర్ధవంతంగా నిర్వహించి ప్రజల సంక్షేమానికి విశేష సేవలు అందించారు. దివిసీమ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి వేలాది ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేయడం రైతులు మత్స్యకారులు వెనుకబ డిన వర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేయడం ఆయన ప్రజాహిత దృక్పథానికి నిదర్శనమన్నారు. తెలుగు భాషా సంస్కృతులు అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమైనది 1975లో హైదరాబాదులో జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి ప్రపంచ తెలుగు ప్రజలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చారు. అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి తొలి అధ్యక్షుడిగా సేవలందించి తెలుగు భాషకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. విద్యాశాఖ మంత్రిగా విద్యాసంస్కరణలు చేపట్టి ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురుపూజోత్సవముగా నిర్వహించే సంప్రదాయాన్ని ప్రారంభించారు. బాలల ప్రతిభను వెలికితీయడానికి ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ స్థాపనకు కూడా కృషి చేశారు. మండలి వెంకటకృష్ణా రావు గారి వ్యక్తిత్వం ఎంతో ఆదర్శప్రాయమైనది నిరాడంబర జీవితం నిజాయితీ మానవతా దృక్పథం గాందేయ విలువల పట్ల అచంచల విశ్వాసం ఆయన జీవితాన్ని మహోన్నతంగా నిలిపాయి. బాధలో ఉన్న వారిని మనమే ముందుగా వెళ్లి ఓదార్చలి అనే ఆయన సందేశం నేటికీ మనందరికీ మార్గదర్శకం ఆయన శత జయంతి సందర్భంగా ఆయన ఆశయా లను సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోల, జిల్లా టూరిజం అధికారి రమణారెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే ఏడి కనక ప్రసాద్ రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు, బాలికల భద్రతే లక్ష్యం

**- సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ రాజశేఖర్**

**కొత్తచెరువు** : మహిళలు, బాలికల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని కొత్తచెరువు అప్‌గ్రేడ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం కొత్తచెరువులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ అపరిచితులను గుడ్డిగా నమ్మరాదని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి కీలక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 అత్యవసర సేవలు లేదా సమీప పోలీసులను సంప్రదించాలని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతా యుతంగా వినియోగించాలని, వ్యక్తిగత ఫోటోలు, లొకేషన్ వంటి సమాచారాన్ని బహిరంగంగా పంచుకోవడం వల్ల ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఫేక్ లింకులు, వీడియో కాల్ బ్లాక్‌మెయిల్, ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, ఓటీపీ మోసాలు వంటి సైబర్ నేరాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా మౌనంగా ఉండకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, మహిళలకు చట్టం పూర్తి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. రాత్రి వేళల్లో ప్రయాణించే సమయంలో కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం, విశ్వసనీయ రవాణా సౌకర్యాలను మాత్రమే వినియోగిం చడం వంటి భద్రతా చర్యలను పాటించాలని సూచించారు. చిన్నారులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్న ఆయన, మహిళలు స్వీయ రక్షణపై అవగాహన పెంపొందించుకుని అవసరమైతే సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ పొందాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, పోలీసు సేవలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.










## బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీలో...

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశం

**పుట్టపర్తి :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మంగళవారం ఉదయం బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీని ఆకస్మికంగా సందర్శించి గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా లేఅవుట్‌లోని ప్రతి ఇంటి నిర్మాణ స్థితి, లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్ డేటా ఆధారంగా ప్రత్యేక ఫార్మాట్‌లో సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బేస్‌మెంట్ స్థాయి నుంచి పూర్తయిన ఇళ్ల వరకు సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించిన కలెక్టర్, వివిధ కారణాలతో నిలిచిపోయిన గృహ నిర్మాణాలను గుర్తించి లబ్ధిదారులతో మాట్లాడి వెంటనే పనులు పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా హౌసింగ్ అధికారి వెంకటనారాయణ, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ), తహసీల్దార్ సంహిత, మున్సిపల్ అధికారులు, హౌసింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.







---

#### తెలుగు భాషా, సాంస్కృతిక విలువలకు మండలి వెంకట కృష్ణారావు

## సేవలు చిరస్మరణీయం: ఆర్డీఓ సువర్ణ

**పుట్టపర్తి :** తెలుగు భాష, సాహిత్యం, విద్యా రంగం, సామాజిక సేవలకు విశిష్ట సేవలందించిన శ్రీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అధికారులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సువర్ణ మాట్లాడు తూ, తెలుగు భాషాభివృద్ధి, సాహిత్య వికాసం, విద్యా రంగ ప్రగతి, సామాజిక సేవలో మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి చిరస్మరణీ యమని కొనియాడారు. ఆయన ఆశయాలను భావి తరాలు ఆదర్శంగా తీసుకుని తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సక్సేనా, జిల్లా పర్యాటక శాఖ అధికారి కే. ప్రతాప్ రెడ్డి, తెలుగు పండితులు ఐజాక్, చంద్రశేఖర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





#### ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు

#### 62 ఏళ్లకు పెంపు నిర్ణయానికి సీఎం చంద్రబాబుకు

## డీఆర్‌డీఏ-సెర్ప్ ఉద్యోగుల కృతజ్ఞతలు

**అనంతపురం :** ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, కార్పొరేషన్‌లు, గురుకుల పాఠశాలలు, 9వ, 10వ షెడ్యూల్‌లోని వివిధ ప్రభుత్వ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం రిటైర్డ్ అవుతున్న ఉద్యోగులతో పాటు ఇప్పటికే పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కూడా గొప్ప ఊరటనిచ్చిందని డీఆర్‌డీఏ-సెర్ప్ ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డీఆర్‌డీఏ-సెర్ప్ కార్యాలయంలో ఇటీవల పదవీ విరమణ పొందిన 23 మంది ఉద్యోగులు ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. శైలజకు జాయినింగ్ రిపోర్టును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కరుణకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ-సెర్ప్ సిబ్బంది ఈశ్వరయ్య, రాధారాణి, గంగాధర్, జిలాన్ భాషా, సత్యనారాయణ, రాజేశ్వరి, వీరస్వామి, రామ్మూర్తి, మదిలేటి తదితరులతో పాటు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు



#### మద్యం సేవించి వాహనాలు నడిపిన

## 9 మందికి రూ.90 వేల జరిమానా

**హిందూపురం /కదిరి :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ కేవీ మహేష్, కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో హిందూపురం రూర ల్, కదిరి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న తొమ్మిది మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు. వారిలో హిందూపురం రూరల్ పరిధిలో ముగ్గురు, కదిరి పట్టణ పరిధిలో ఆరుగురు ఉన్నారు. అనంతరం నిందితులను హిందూపురం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్, కదిరి న్యాయస్థానాల్లో హాజరుపరచగా, విచారణ అనంతరం ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.90,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని కదిరి పట్టణ సీఐ వెంకటేశ్వర్లు, హిందూపురం రూరల్ అప్‌గ్రేడ్ ఎస్సై మునీర్ అహ్మద్ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్, ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



#### ఆగస్టు 17-19 వరకు...

## టీటీడీ వస్త్రాల ఈ-వేలం

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను ఆగస్టు 17 నుంచి 19 వరకు ఈ-వేలం ద్వారా విక్రయించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఈ వేలంలో మొత్తం 177 లాట్లలో కొత్తవి, ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు అందుబాటులో ఉంటాయి. టర్కీ టవళ్లు, సాధారణ టవళ్లు, లుంగీలు, శాలువాలు, బెడ్‌షీట్లు, దిండుకవర్లు, న్యాప్‌కిన్లు, చేతి రుమాళ్లు, పిల్లో కవర్లు, బ్లౌజ్ పీస్‌లు, దుపట్టాలు, పరదాలు, హుండీ గలీబులు, ఊర్వాడాలు తదితర వస్త్రాలను ఈ-వేలంలో విక్రయించనున్నారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం (వేలములు)ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

---

#### నేడు ఓడిచెరువులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటన

**పుట్టపర్తి :** పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆగస్టు 5న ఓడిచెరువు మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానం అందించారు. ఉదయం 11 గంటలకు ఓడి చెరువు మండలం డబురువారిపల్లి గ్రామంలో నిర్వహించే ఇంటింటా తెలుగుదేశం ప్రచార కార్యక్రమం లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొంటారు. అనంతరం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై పాసు పుస్తకాలను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు తిప్పేపల్లి పంచాయతీలో నిర్వహించే ఇంటింటా తెలుగుదేశం ప్రచార కార్యక్రమంతో పాటు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలోనూ వారు పాల్గొంటారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.





#### స్టాకింగ్ తీవ్రమైన నేరం.. ప్రారంభ దశలోనే

## ఫిర్యాదు చేయాలి

### : రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ

**అనంతపురం :** మహిళలపై జరిగే స్టాకింగ్‌ను చిన్న విషయంగా తీసుకోకుండా ప్రారంభ దశలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. సమాజంలో స్టాకింగ్ నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. మంగళవారం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్కేయూ) ఇంజినీరింగ్ విభాగ సమావేశ మందిరంలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళలపై వేధింపులు, స్టాకింగ్, సైబర్ స్టాకింగ్ నివారణ అంశాలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. శైలజ మాట్లాడుతూ, ఒకరి ఇష్టానికి వ్యతిరేకంగా పదేపదే వెంబడించడం, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, గిఫ్టులు పంపడం, సోషల్ మీడియా ద్వారా వేధించడం, నకిలీ ఖాతాలు సృష్టించడం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి చర్యలన్నీ స్టాకింగ్ పరిధిలోకే వస్తాయని, ఇది చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. గతంలో భౌతికంగా జరిగే స్టాకింగ్ ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం సైబర్ స్టాకింగ్ వేగంగా పెరుగుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులు ఆధారాలను భద్రపరచి వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. యువతలో అవగాహన పెంపొందించడం ద్వారా ఇలాంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న అనంతపురం పీటీసీ ప్రిన్సిపాల్ సుప్రజ ఐపీఎస్ స్టాకింగ్‌కు సంబంధించిన పలు కేస్ స్టడీలను వివరించి, వివాహిత మహిళలు కూడా ఇలాంటి వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. కొన్నిసార్లు ఈ ఘటనలు కుటుంబ విభేదాలు, తీవ్ర మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల వరకు దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. సీనియర్ ఏపీపీ ఎన్.సి. సంగీత స్టాకింగ్‌కు సంబంధించిన చట్టాలు, ఫిర్యాదు ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించగా, మానసిక నిపుణురాలు డా. సురేఖ బాధితులపై కలిగే మానసిక ప్రభావాలను వివరించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తనకు ఎదురైన స్టాకింగ్ అనుభవాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌తో పంచుకోవడం కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఆలోచింపజేసింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత కోసం అవగాహన కార్యక్రమాలు, చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు డా. శైలజ తెలిపారు. కార్యక్రమంలో ఉమెన్ కమిషన్ సలహాదారు సూయాజ్, ఐసీడీఎస్ పీడీ సాజిదా బేగం, ఎస్కేయూ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు, సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాకింగ్, సైబర్ స్టాకింగ్ నివారణపై అవగాహన కల్పించారు.







#### ఆగస్టు 6న హిందూపురం ప్రభుత్వ ఐటీఐలో

## మెగా జాబ్ మేళా

**- 10 ప్రముఖ కంపెనీలతో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు**


**హిందూపురం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీన హిందూపురంలోని లేపాక్షి రోడ్డులోని శ్రీకంఠపురం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మురళీకృష్ణ తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 10 ప్రముఖ జాతీయ, బహుళజాతి సంస్థలు పాల్గొంటున్నాయని, 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు పాల్గొనవచ్చన్నారు. బెర్గర్ పెయింట్స్, SLAP, విప్రో, కియా ఇండియా, హ్యుందాయ్ మొబిస్, ఏథర్ ఎనర్జీస్, ఫాక్స్‌కాన్ తదితర ప్రముఖ కంపెనీలు అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000 నుంచి రూ.25,000 వరకు వేతనం లభించే అవకాశం ఉందని, పెనుకొండ, హిందూపురం, పాలసముద్రం, అనంతపురం, బెంగళూరు ప్రాంతాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలతో జాబ్ మేళాకు హాజరుకావాలని, ముందస్తుగా https://naipunyam.ap. gov.in/dashboard/module-drilldown? cardTypeRresume&fromPageRhome-page&keyRresume లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9440748821, 8523831381 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

---

#### గిరిజన విద్యార్థుల సమగ్ర వికాసానికి గిరిజన సంక్షేమ శాఖ-ఆర్ట్ ఆఫ్ లివింగ్ మధ్య

# అవగాహన ఒప్పందం

**పుట్టపర్తి :** గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఏకాగ్రత, మానసిక ఉల్లాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు శ్రీ సత్యసాయి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ మరియు బెంగళూరుకు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ మధ్య ఒక సంవత్సరం కాలపరిమితితో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై ఇరు వర్గాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని 1,150 మంది విద్యార్థులు, సుమారు 100 మంది గురుకుల ఉపాధ్యాయులకు ఏడాది పాటు యోగా, ధ్యానం, ప్రాణాయామం, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ నైపుణ్యాలు, సంస్థాగత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో చదువుపై ఏకాగ్రత పెంపొందించడం, మానసిక ఒత్తిడిని అధిగమించడం, వ్యక్తిత్వ వికాసం సాధించడం, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిపుణులు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. అలాగే ఉపాధ్యాయులకు విద్యార్థుల మానసిక ధోరణిని అర్థం చేసుకుని సమర్థవంతమైన బోధన అందించేలా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ తరఫున కుమార్ నాయక్, కుమార్ నాయుడు, ప్రవీణ్ కుమార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులు ప్రతిభలో ఎవరికీ తీసిపోరని, ఆర్ట్ ఆఫ్ లివింగ్ అందించే యోగా, ధ్యానం, వ్యక్తిత్వ వికాస శిక్షణ ద్వారా వారు విద్యలోనే కాక జీవితంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీరాములు నాయక్, గురుకుల పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు...
# పటిష్ట చర్యలు చేపట్టాలి
### ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

**మదనపల్లె, ఆగస్టు 4 పల్లె సాక్షి :** జిల్లాలో గ్రామీణ రహదారులు జాతీయ, రాష్ట్ర రహదారులకు అనుసంధానమయ్యే ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మదన పల్లె కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జాతీయ, రాష్ట్ర రహదారులకు అనుసంధానమయ్యే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, వీధి దీపాలు వంటి భద్రతా ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 236 అవసరమైన ప్రాంతాలను గుర్తించగా, ఇప్పటికే 108 చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు, మిగిలిన 128 ప్రాంతాల్లో కూడా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన 18 బ్లాక్‌స్పాట్‌లలో 11 ప్రాంతాల్లో భద్రతా చర్యలు పూర్తయ్యాయని, మిగిలిన ప్రాంతాల్లో వేగ నిరోధకాలు, హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల స్పీడ్ డిటెక్టెడ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. అనధికారికంగా సైలెన్సర్లు మార్పులు చేసి అధిక శబ్దంతో వాహనాలు నడిపే వారిపై పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల్లో పెండింగ్ పరిహారాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారి సమీపంలో మదనపల్లె వద్ద ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని డీఎంహెచ్‌వోకు ఆదేశించారు. టమోటా మార్కెట్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాల వినియోగంపై



ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజల ప్రాణ రక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతకు సంబంధించి పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు గత ఏడాదితో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు సుమారు 20 శాతం తగ్గినప్పటికీ, జూన్, జూలై నెలల్లో ప్రమాదాల సంఖ్య పెరిగిందని తెలిపారు. ముఖ్యంగా అతివేగం, ఓవర్‌టేకింగ్, భారీ వాహనాల రద్దీ, ట్రాక్టర్లపై రిఫ్లెక్టివ్ టేపులు, హెచ్చరిక లైట్లు లేకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై తిరిగే ట్రాక్టర్లకు తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ టేపులు, లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్‌స్పాట్‌ల వద్ద ఇంజినీరింగ్ పరమైన శాశ్వత పరిష్కారాలు చేపట్టడంతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ఆ సమయంలో ప్రత్యేక ట్రాఫిక్ అమలు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, నివాస ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయడం, రహదారులపై తిరిగే పశువులను నియంత్రించడం, ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే ఆక్రమణలను తొలగించడం వంటి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఎటువంటి ఆలస్యం లేకుండా అత్యవసర వైద్యం అందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు కోసం చికిత్స ఆలస్యం చేయరాదని స్పష్టం చేశారు. ప్రమాద బాధితులను ఆసుపత్రులకు తరలించే గుడ్ సమారిటన్‌లకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని, ప్రభుత్వ మార్గదర్శకాలను అన్ని ఆసుపత్రులు, పోలీసు అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాలు, మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, జిల్లా రవాణా శాఖ అధికారి, ఆర్ అండ్ బి అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, డీఎంహెచ్‌వో, మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు, ఎస్‌హెచ్‌వోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు క్రీడానైపుణ్యాన్నిపెంపొందించుకోవాలి
### ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ కె. గురవయ్య

**తిరుపతి ఆగస్టు 4 పల్లె సాక్షి :** విద్యుత్ ఉద్యోగులు వివిధ క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్ ఒ హెచ్ఆర్డి) కె. గురవయ్య పేర్కొన్నారు. తిరుపతిలో ఈనెల 4వతేదీ నుంచి 6వతేదీ వరకు మూడు రోజులపాటు జరిగే 48వ ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ అథ్లెటిక్, చెస్ ఛాంపియన్ షిప్, బాల్ బ్యాడ్మిటన్, క్యారమ్ టోర్నమెంట్ 2026–27 ప్రారంభ కార్యక్రమం మంగళవారం ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ కె. గురవయ్య మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తూ క్రీడల్లో పాల్గొనేందుకు సమయాన్ని కేటాయించడం అభినందనీయ మని కొనియాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమే అయినప్పటికీ స్నేహపూరిత వాతావరణంలో గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొనాలన్నారు. ఉద్యోగులు ఉల్లాసంగా పోటీల్లో పాల్గొంటూ ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐకమత్యంతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలతో సంస్థ అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం. మురళీ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, కె. సంపత్ కుమార్




తదితరులు మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుంటూ విధి నిర్వహణలో ఉద్యోగులు అత్యుత్తమ సేవలందించాలని కోరారు. ఉద్యోగులు క్రీడలతో పోటీతత్వం ద్వారా బలహీనతల్ని అధిగమించేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. క్రీడాకారులు ఉల్లాసంతో క్రీడల్లో పాల్గొంటూ, మనస్సు నిండా ఆనందాన్ని నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీకాంత్, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు వి. చంద్రశేఖర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి జి. గంగాధర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార వడివేలు, స్పోర్ట్స్, గేమ్స్ కార్యదర్శి లీలా రామ్, పురుషోత్తం, జయప్రకాష్, ముని ప్రసాద్, రమేష్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యవరంలో అట్టహాసంగా ప్రారంభమైన...
# ఆడమ్ మెమోరియల్ సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్

**ఆరోగ్యవరం, ఆగస్టు 4 పల్లె సాక్షి :** ఆరోగ్యవరం ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ప్రతిష్టాత్మకమైన ఆడమ్ మెమోరియల్ సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. దక్షిణ భారత రాష్ట్రాల నుంచి విచ్చేసిన జట్లు, క్రీడాభిమానులు, మాజీ క్రీడాకారులు, స్థానిక ప్రజల సమక్షంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ టోర్నమెంట్ స్థానిక సంఘ పాస్టర్ రేవ. ఎ. అబ్రహాం వారి ప్రార్థనలతో ప్రారంభమైంది. అనంతరం రేవ. డా. ఎం. ఏ. నెల్సన్ (జమ్మలమడుగు), రేవ. నోయల్ విజయ్ భూషణ్ (బురకాయలకోట) ఆశీర్వచనాలు అందించి, టోర్నమెంట్ ను విజయవంతంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సి ఎస్ ఐ రాయలసీమ డయాసిస్ అసిస్టెంట్ సెక్రటరీ డి. సి. అన్నీస్ మోసెస్ (నేషీ), స్థానిక



ఫుట్‌బాల్ క్రీడాకారులు మరియు స్వచ్ఛంద సేవకులు విశేష కృషి చేశారు. వారి సమిష్టి సహకారంతో ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను దివంగత ఆడమ్ కుటుంబ సభ్యుల ద్వారా ఈ టోర్నమెంట్ నిర్వహించబడుతున్నది, గ్రామీణ యువతలో ఫుట్‌బాల్ క్రీడను ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులకు వేదిక కల్పించడం ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం తొలి మ్యాచ్ ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. ప్రేక్షకుల కేరింతలు, ఆటగాళ్ల అద్భుత ప్రతిభతో ఆరోగ్యవరం ఫుట్‌బాల్ మైదానం క్రీడా సంబరాలతో కళకళలాడింది. రాబోయే రోజుల్లో జరిగే పోటీలు మరింత ఉత్కంఠభరితంగా సాగనున్నాయని, ఈ టోర్నమెంట్ దక్షిణ భారత ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి విశేషంగా దోహదపడు తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.


## రోడ్డు ప్రమాదాల నివారణకు...
# పటిష్ట చర్యలు చేపట్టాలి
### ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

**మదనపల్లె, ఆగస్టు 4: పల్లె సాక్షి :** జిల్లాలో గ్రామీణ రహదారులు జాతీయ, రాష్ట్ర రహదారులకు అనుసంధానమయ్యే ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సంబంధిత అధికారులను



ఆదేశించారు. మంగళవారం మదనపల్లె కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జాతీయ, రాష్ట్ర రహదారులకు అనుసంధానమయ్యే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, వీధి దీపాలు వంటి భద్రతా ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 236 అవసరమైన ప్రాంతాలను గుర్తించగా, ఇప్పటికే 108 చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు, మిగిలిన 128 ప్రాంతాల్లో కూడా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన 18 బ్లాక్‌స్పాట్‌లలో 11 ప్రాంతాల్లో భద్రతా చర్యలు పూర్తయ్యాయని, మిగిలిన ప్రాంతాల్లో వేగ నిరోధకాలు, హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల స్పీడ్ డిటెక్టెడ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. అనధికారికంగా సైలెన్సర్లు మార్పులు చేసి అధిక శబ్దంతో వాహనాలు నడిపే వారిపై పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల్లో పెండింగ్ పరిహారాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారి సమీపంలో మదనపల్లె వద్ద ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని డీఎంహెచ్‌వోకు ఆదేశించారు. టమోటా మార్కెట్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాల వినియోగంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజల ప్రాణ రక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతకు సంబంధించి పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు గత ఏడాదితో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు సుమారు 20 శాతం తగ్గినప్పటికీ, జూన్, జూలై నెలల్లో ప్రమాదాల సంఖ్య పెరిగిందని తెలిపారు. ముఖ్యంగా అతివేగం, ఓవర్‌టేకింగ్, భారీ వాహనాల రద్దీ, ట్రాక్టర్లపై రిఫ్లెక్టివ్ టేపులు, హెచ్చరిక లైట్లు లేకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై తిరిగే ట్రాక్టర్లకు తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ టేపులు, లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్‌స్పాట్‌ల వద్ద ఇంజినీరింగ్ పరమైన శాశ్వత పరిష్కారాలు చేపట్టడంతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ఆ సమయంలో ప్రత్యేక ట్రాఫిక్ అమలు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, నివాస ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయడం, రహదారులపై తిరిగే పశువులను నియంత్రించడం, ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే ఆక్రమణలను తొలగించడం వంటి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఎటువంటి ఆలస్యం లేకుండా అత్యవసర వైద్యం అందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు కోసం చికిత్స ఆలస్యం చేయరాదని స్పష్టం చేశారు. ప్రమాద బాధితులను ఆసుపత్రులకు తరలించే గుడ్ సమారిటన్‌లకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని, ప్రభుత్వ మార్గదర్శకాలను అన్ని ఆసుపత్రులు, పోలీసు అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాలు, మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, జిల్లా రవాణా శాఖ అధికారి, ఆర్ అండ్ బి అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, డీఎంహెచ్‌వో, మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు, ఎస్‌హెచ్‌వోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో
# తల్లిపాలు వారోత్సవం

**శ్రీకాళహస్తి ఆగస్టు 4 పల్లె సాక్షి :** తల్లిపాలు వారోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్లో ( ఏరియా




హాస్పిటల్) మంగళవారం ఉదయం 11 గంటలకు తల్లిపాల వారోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మల్లెమాల ప్రమీల, డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ తల్లి కాన్పు అయిన తర్వాత మూడు గంటల నుండి ముర్రిపాలు ఇవ్వవచ్చని అవి అమృతంతో సమానమని మూడేళ్ల వరకు బిడ్డకి తల్లిపాలే పట్టాలని అప్పుడే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. తల్లి మంచి పౌష్టిక ఆహారము తీసుకోవాలని ప్రతిసారి బిడ్డకు పాలు ఇచ్చిన తర్వాత శుభ్రంగా నిప్పల్ క్లీన్ చేసుకోవాలని ,పరిశుభ్రంగా బిడ్డని ఉంచుకోవాలని సూచించారు. రోటరీ క్లబ్ మరియు ఆత్మీయ మిత్రబృందం బి.ఏ డిగ్రీ బ్యాచ్ వారి సౌజన్యంతో, చంటి బిడ్డ తల్లులకు బాలింతలకు బ్రెడ్, పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పెటల్ సూపర్డెంట్ డాక్టర్ మురళీకృష్ణ, రోటరీ ప్రెసిడెంట్ మల్లెమాల ప్రమీల, సెక్రటరీ మ్యాగీ లారా, కంద్రిగ ఉమా, పార్థసారథి, స్వర్ణ మూర్తి, ముని ప్రసాదు, కళ్యాణి, ప్రమీల, సదానందం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంతో ఎండిపోతున్న పంటలు

## చౌడేపల్లిలో శాస్త్రవేత్తల పర్యటన

**చౌడేపల్లి ఆగస్టు 4 పల్లె సాక్షి :** చౌడేపల్లి మండలంలోని కొండామరి, వెంగళపల్లి, దిగువపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం విస్తృతంగా పర్యటించింది. కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కే. మంజుల ఆధ్వర్యంలో పెరమాళ్ళపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం, కేవీకే కలికిరి అగ్రి పాలిటెక్నిక్ శాస్త్రవేత్తలు ఎల్ నినో ప్రభావం వల్ల దెబ్బతింటున్న వివిధ పంటలను నేరుగా పరిశీలించారు. వర్షాలు లేకపోవడంతో వేరుశనగ పంట ఎదుగుదల లేక ఎక్కడికక్కడ ఎండిపోతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. అంతర పంటలుగా వేసిన అలసంద, అనుములు వాడిపోయి పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని గుర్తించారు. అలాగే బోరు బావుల్లో నీటిమట్టం పడిపోవడంతో పాడి ఆవుల కోసం పెంచుతున్న సూపర్ నేపియర్, జొన్న వంటి పశుగ్రాస పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు కురిసినప్పుడు కంది, అలసంద, అనుములు, ఉలవ, పెసర, మినుము, కొర్ర, జొన్న, సజ్జ, ఆముదం వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే కూరగాయలు, పండ్లతోటలు, పూలతోటల్లో నీటి ఆవిరిని తగ్గించడానికి పంట వ్యర్థాలు, ఎండుటాకులు, చిన్న కొమ్మలను ఆచ్ఛాదనగా (మల్చింగ్) వేసుకోవాలన్నారు. దీనివల్ల నేలలో తేమ నిలవడమే కాకుండా, ఈ వ్యర్థాలు కుళ్ళి ఎరువుగా ఉపయోగపడతాయని తెలిపారు. వీలున్న రైతులు పొలాల వద్ద వర్షపు నీటిని నిల్వ చేసుకోవడానికి గుంతలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి రక్షణ పొందేందుకు రైతులందరూ తప్పనిసరిగా పంట భీమా చేయించుకోవాలని స్పష్టం చేశారు. ఈ పొలాల సందర్శన కార్యక్రమంలో పెరుమాళ్ళపల్లి రీసెర్చ్ స్టేషన్ హెడ్ డాక్టర్ ఎం. రెడ్డి కుమార్, సైంటిస్ట్ డాక్టర్ కె.ఆర్. ఠాగోర్, మండల వ్యవసాయ అధికారి మోహన్, సబ్జెక్టు మేటర్ స్పెషలిస్ట్ ఎస్. సోమశేఖర బాబు, అగ్రి ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ అధ్యాపకురాలు జ్యోత్స్న, పాలిటెక్నిక్ విద్యార్థినులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వ... 2 ఏళ్ల సంబరాలు..

### పీలేరు ఎమ్మెల్యే నల్లారి ఇంటింటి ప్రచారం
### అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన..గుర్రంకొడ,తరిగొండలో
### ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి విస్తృత ప్రచారం
### ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికీ చేరవేస్తున్న పీలేరు ఎమ్మెల్యే..
### ప్రజా సమస్యలు స్వయంగా తెలుసుకున్న నల్లారి
### కూటమి ప్రభుత్వ 2 ఏళ్ల విజయాలు ప్రతి ఇంటికీ..
### ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**పీలేరు పల్లె సాక్షి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ఆయనకు హారతులతో ఘన స్వాగతం పలికారు. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ, తరిగొండ పట్టణాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి వివరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభిప్రాయాలు, సూచనలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత కు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రాష్ట్రానికి పెట్టుబడులు, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్లు, తల్లికి వందనం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత 2 ఏళ్లలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తోంది. ప్రతి పథకం లబ్ధిదారుడికి చేరాలనేదే మా లక్ష్యం. ప్రజల ఆశీస్సులతోనే ఈ ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు తీసుకొస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాయుని జగదీష్, మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్,ఏ జాజ్ అహ్మద్, మూర్తి స్వామి, ఎల్లుట్ల మురళి, చలమారెడ్డి, ఐ టి డి పి రంజిత్, ఎంపీటీసీ ప్రసాద్ నాయుడు, తరిగొండ చంద్రబాబు వెంకటరమణ రామాపురం ఆనందయ్య రెడ్డి, క్రాంతి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అందరి సంక్షేమమే దేశం ధ్యేయం

## మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి

**పీలేరు పల్లె సాక్షి :** సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమంతో పాటు అభివృద్ధి కృషి చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి అన్నారు.




మంగళవారం ఆయన పట్టణంలోని బండ్లవంక, ట్రెజరీ వీధి, రాములవారి గుడి, సిల్వర్ లాడ్జి, సాయిబాబా స్కూల్ వీదులలో ఇంటింటికి దేశ ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కుమార స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను

# పరిశీలించిన చైర్మన్

**శ్రీకాళహస్తి పల్లె సాక్షి :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన విజ్ఞానగిరి పై వెలసి ఉన్న కుమారస్వామి ఆడి కృత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ , దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా దేవస్థానం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న సుందరీకరణ (బ్యూటి ఫికేషన్) పనులను పరిశీలించా రు. అలాగే విజ్ఞానగిరి చుట్టుపక్కల ఎలాంటి ఆక్రమణలు జరగకుండా దేవస్థానం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ పనులను పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల రద్దీని సక్రమంగా నియంత్రించేందుకు దేవస్థానం ఆవరణలోనే క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అవసరమైన తాగునీరు, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్యం, భద్రతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలను సమృద్ధిగా కల్పించాలని సూచించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ ప్రత్యేకంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



### గ్రామీణాభివృద్ధి విభాగంలో...

# జాతీయ అవార్డు అందుకున్న రాజన్న ఫౌండేషన్

**తిరుపతి, ఆగస్టు 4 పల్లె సాక్షి :** సీఎస్ఆర్ టైమ్స్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన 13వ జాతీయ కార్పొరేట్ సామాజిక బాధ్యత ట పర్యావరణ, సామాజిక, సుపరిపాలన సదస్సు మరియు అవార్డులు--2026లో గ్రామీణ ట మౌలిక సదుపాయాల అభివృద్ధి (గ్రామాభివృద్ధి) విభాగంలో రాజన్న ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును అందుకుంది. ఈ అవార్డును రాజన్న ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరీనేని భారతదేశంలోని రొమేనియా రాయబారి సెనా లతీఫ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ మాజీ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి భాస్కర్ ఛటర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి, గ్రామాల సమగ్ర అభివృద్ధి రంగాల్లో రాజన్న ఫౌండేషన్ చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్, రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి పట్ల మా నిబద్ధతకు ఈ జాతీయ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఈ గౌరవాన్ని మా ఉద్యోగులు, భాగస్వాములు, గ్రామీణ ప్రజలకు అంకితం చేస్తున్నాం. సమగ్ర గ్రామీణాభివృద్ధి ద్వారా 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనకు రాజన్న ఫౌండేషన్ తన సేవలను మరింత విస్తరిస్తుంది" అని అన్నారు. సమ్మిళిత భారత నిర్మాణంలో బాధ్యతాయుత వ్యాపారాల పాత్ర" అనే అంశంతో నిర్వహించిన ఈ సదస్సులో వికసిత్ భారత్--2047 మరియు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనకు విశేష కృషి చేస్తున్న సంస్థలను సత్కరించారు.




### ప్రసూతి వైద్యశాలలో ఘనంగా

# ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు

**తిరుపతి పల్లె సాక్షి :** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా ఈరోజు తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో మెడికల్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. ప్రమీల దేవి గారు మరియు సివిల్ సర్జన్ RMO డా రామనారాయణ రెడ్డి ప్రత్యేక వక్తలుగా పాల్గొన్నారు. వక్తల ప్రసంగాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డా. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ –లిలి"తల్లి పాలు అనేది శిశువుకు లభించే మొట్టమొదటి టీకా. జన్మించిన మొదటి అరగంటలోనే తల్లిపాలు ఇవ్వడం. ప్రతిరోజూ 8-10 సార్లు తల్లి శిశువు కు తల్లిపాలు ఇవ్వడం, ఆ తరువాత 6 నెలలు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ప్రతి తల్లి, కుటుంబం సభ్యుల భాధ్యత. తల్లిపాలతో శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చు. ప్రభుత్వశీ అందించే అన్ని సౌకర్యలను వినయోగించుకొని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం "అని తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. ప్రమీల దేవి మాట్లాడుతూ తల్లి పాలలో శిశువుకు కావాల్సిన అన్ని పోషకాలు, ప్రతి రక్షకాలు సహజంగా ఉంటాయు. ముర్రుపాలు శ్రేష్ఠమైనవి. ప్రసవం అయిన వెంటనే చనుబాలు పిండకుండా బిడ్డకు ఇవ్వాలి. పనికి, ఉద్యోగానికి వెళ్లే తల్లులు కూడా పాలు పిండి నిల్వ చేసి శిశువుకు ఇవ్వవచ్చు. తల్లి –బిడ్డకు పాలు ఇచ్చుట వలన తల్లికి కూడా గర్భాశయశీ త్వరగా సాధారణ స్థితికి రావడంతో పాటు రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. తల్లి పాలు సహజ సిద్ధంగా లభించే అమూల్యమైన ఆహారం. దేవుడిచ్చిన వరం. బాలింతకు మంచి పోషక ఆహారంతో పాటు, తగినంత విశ్రాంతి, పరిశుభ్రత అవసరమని, వారికి అన్ని వసతులతో,తల్లి, బిడ్డ ఆరోగ్యం కొరకు కుటుంబ సభ్యులు సహకరించాలని తెలియ చేశారు. సివిల్ సర్జన్ =మీా డా రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "ఆసుపత్రిలో చేరినప్పటినుండి డిశ్చార్జి అయ్యేవరకు ప్రతి తల్లికి తల్లిపాలపై , శిశువుకు తల్లిపాలు పట్టించే విధానం పై సరైన విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం మా అందరి బాధ్యత. ప్రతిరోజు వైద్యులు, వివిధ స్థాయిల అధికారులు, నర్సింగ్ స్టాఫ్, కౌన్సిల్లర్స్, ఆరోగ్య కార్యకర్తలు అందరూ గర్భవతులు, బాలింత తల్లులకు,వారి కుటుంబ సభ్యులకు, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నారు. నర్సింగ్ విద్యార్థులు కూడా సమాజంలో తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించే రాయబారులు గా ఉండాలి "అని సూచనలు ఇచ్చారు. లెక్చరర్ ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా. నిర్మలమ్మ మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు తల్లి పాలు ఇచ్చిన వెంటనే శిశువును భుజం పై వేసుకొని చిన్నగా తట్టాలని (బర్పింగ్ ), తట్టుట వలన శిశువు పాలతో పాటు గాలిని కూడా పీల్చి వుంటారు కావున గాలి బయటకు వచ్చి పాలు సులభంగా జీర్ణం అయి సుఖంగా నిద్ర పోతారని,శిశువుకు పాలు ఇచ్చినప్పుడల్లా పరిశుభ్రత పాటించాలని, శిశువుకు కావలసినప్పు డల్లా తల్లిపాలు ఇవ్వాలని, తల్లి పాలలో శిశువుకు కావలసిన పోషకఆహారంతో పాటు, శక్తి, తగినశీత వేడి, సులభశీగా లభ్యమవడంతో పాటు శుచి, శుభ్రత కలిగి వుండి, శిశువు ఆరోగ్యంగా అభివృద్ధి చెందుటకు ఉపయోగం కల్గి ఉంటుందని , వ్యాధినిరోధక శక్తి తో పాటు, అంటు వ్యాధులు అలర్జీ రాకుండా శిశువును తల్లి పాలు సంరక్షణ చేస్తుందని, తల్లికి, శిశువుకు మధ్య అనుబంధం కల్గి ఉంటుందని ప్రతి ఒక్కరూ అవగాహనతో పాటు ఆచరణ ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమములో నర్సింగ్ సూపరింటెండెంట్ అమరావతి, హెడ్ నర్స్లు, శ్రీమతి రాణి, జయకుమారి,శాంత, పబ్లిక్ హెల్త్ నర్స్ హారోహరమ్మ,, ఎం పీ హెచ్ ఈ ఓ బాలసుబ్రమణ్యశీ,స్టాఫ్ నర్స్లు , హెల్త్ సూపెర్వైసర్ లలిత, కౌన్సిలర్స్ బేబీకుమారి, పవిత్ర, స్వర్ణలత, తల్లులు కుటుంబ సభ్యులు, మోహన్ బాబు నర్సింగ్ కాలేజ్ ఫాకల్టీ, నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.





# డీఎస్సీ అక్రమాల నిగ్గు తేలాలి

## మాజీ ఎమ్మెల్యే చింతల

**కలికిరి పల్లె సాక్షి :** అధికార పార్టీ తెలుగు దేశం పార్టీ చేపట్టిన డీఎస్సీ లొ జరిగిన అక్రమాలనిగ్గు తేల్చేందుకు సిబిఐ ఎంక్వయిరీ వేయాలని మాజీ ఎమ్మెల్యే చింత రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. కలికిరి పట్టణం అజయ్ కళ్యాణ మండపం నందు మన మన అధినేత వై..యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డి యస్సీ లో జరిగిన అక్రమాలపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని, కారుకుడైన విద్య శాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీ యింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని , నిరుద్యోగ భృతి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీలేరు నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి అధ్యక్షతన అన్ని మండలాలకు సంబంధించి టౌన్ హాల్ మీటింగ్ నిర్వహించాడమైనదిలో పై కార్యక్రమం నందు పీలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 6న గురువారం నుండి 9వరకు వరకు పీలేరు లొ జరిగే రిలే నిరహార దీక్షలను మరియు 10న సోమవారం కె.వి. పల్లి మండలం నందు గర్నిమిట్ట గ్రామం నుండి కె.వి.పల్లి వరకు కార్యకర్తలతో జరుగు ర్యాలీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గంలో అన్ని మండలాలలో వైకాపా పార్టీలో రాష్ట్ర,జిల్లా,మండల మరియు గ్రామ స్థాయిలో వైకాపా పార్టీలో వివిధ హోదాల్లో ఉన్నవారు , వైకాపా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.






APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

### మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమాం హుస్సేన్

# త్యాగ చిహ్నమే మొహర్రం

**బనగానపల్లె ఆగస్టు 4 పల్లె సాక్షి** : బనగానపల్లె పట్టణంలో మత సామరస్యానికి ప్రతీకగాహిందూ,ముస్లిం లు నిర్వహించే మోహ్రరంలో భక్తిభావం ఉప్పొంగించింది.



మంగళవారం బనగానపల్లె పట్టణంలోని పీర్లను జుర్రేరు ఏటికీతరలించారు. తెలంగాణ లోని హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో నిర్వహించే మోహ్రరం బనగానపల్లె కు రెండవ స్థానం దక్కుతుంది. అందు లో భాగంగా బనగానపల్లె పట్టణంలోని ముక్తియర్,ఇక్బాల్ చికెన్ సెంటర్ నందు బనగానపల్లె మత పెద్దలు ప్రభుత్వ ఖాజీ అయిన సయ్యద్ అబ్దాల్ హుసేని ఖాద్రి జండే వాలే సాహెబ్ శిష్యుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మొహరం పండుగ 40 వ రోజు షర్బత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా దస్తగిరి స్వామి పీఠాధిపతి ముస్లిం ల మత గురువు జండే వాలే సాహెబ్ సయ్యద్ అబ్దాల్ సాహెబ్ పాల్గొని ఫాతేహాలు సమర్పించారు.ఈ సందర్భంగా సయ్యద్ అబ్దాల్ హుసేని ఖాద్రి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మనవడు హాజరత్ ఇమామ్ హుస్సేన్ త్యాగ చిహ్నమే మొహరం.బనగానపల్లె పట్టణం లో హిందూ – ముస్లింలు ఐకమత్యంగా చేసుకునే పండుగ మొహరం.ఈ మొహరం పండుగ రెండు తెలుగు రాష్ట్రాలలో హైదరాబాద్ తర్వాత బనగానపల్లె లోనే ఘనంగా పండగ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఆర్తో హాస్పిటల్ డాక్టర్ లు మహబూబ్ బాషా, రియాజ్ మరియు జండే వాలే సాహెబ్ శిష్యులు ఆరిఫ్, తాహిర్,అస్లాం ఇర్ఫాన్,బాషా,షాకీర్, అసిఫ్,మొయిన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి కమిటీ

# ఏర్పాటు చేయాలి

**బెల్లంకొండ ఆగస్టు 4,పల్లె సాక్షి,** ఉద్యోగ,ఉపాధ్యాయులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి అప్పటివరకు 30శాతం మద్యంతర



భృతి (ఐ.ఆర్) ప్రకటించాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమండీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఎస్టియు ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురి చేస్తున్న టెట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి చట్టంలో మార్పులు చేసి రద్దు చేయాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి త్వరలో కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఎస్టియు నాయకుడు మహబూబ్ సుభాని మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా..సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.మండల అధ్యక్షురాలు బి.స్వాతి చిలకమ్మా బాయి మాట్లాడుతూ..ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఈ.ఎల్ బిల్లులు ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రమేష్, రాంబాబు,సత్తెనపల్లి ఏరియా కార్యదర్శి బి.నాగరాజు, పురుషోత్తం,రత్తయ్య,కేశవ చిరంజీవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఈవో అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేసిన

# శివాలయం చైర్మన్

**శ్రీ ధర్మరాజు స్వామి దేవస్థానం దుకాణాల్లో జరిగిన అవినీతిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**ఈవో అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టిన అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి**

**గూడూరు, ఆగస్టు 4 పల్లె సాక్షి** : గూడూరు పట్టణం పరిసర ప్రాంతాల్లో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలకు ఈవో గా ముసునూరి రవికృష్ణ వ్యవహరిస్తున్నారు. ఈవో అవినీతి అక్రమాలపై గూడూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ మూలస్థానేశ్వర స్వామి శివాలయం చైర్మన్, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి గూడూరు టౌన్ మండల అధ్యక్షులు కే దయాకర్ రావు కలిసి ఈవో రవి కృష్ణ అవినీతి అక్రమాలపై గత నెలలో జిల్లా కలెక్టర్ కి పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. పిజిఆర్ఎస్ లో ఆలయ ఈవో ముసునూరి రవికృష్ణ అకౌంట్ నిర్వహణకు సంబంధించిన అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, ఆలయ ఆదాయం, వ్యయాలకు సంబంధించిన లెక్కల్లో పారదర్శకత లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆలయ ఖాతాల నిర్వహణ, బ్యాంకు లావాదేవీలు, నగదు జమ, ఖర్చుల వివరాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పి జి ఆర్ ఎస్ ఫిర్యాదు ఆధారంగా మంగళవారం దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా శ్రీ శ్రీ మూలస్థానేశ్వర స్వామి శివాలయం చైర్మన్ బాలకృష్ణ నాయుడు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏడు నెలలుగా ఆలయ పూజారికి జీతాలు ఇవ్వడం లేదని, సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని లిఖిత రూపంగా ఫిర్యాదు చేశారు. అదేవిధంగా శ్రీ శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజు స్వామి దేవస్థానం దుకాణాలకు సంబంధించి జరిగిన అవినీతి ఆరోపణలపై గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణలో ఉద్దేశించి విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తానని ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

### గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లు పరిశీలించిన...

# మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**రాయలసీమ లిఫ్ట్‌తో కరువు జిల్లాలకు ప్రయోజనకరం...రేవంత్‌రెడ్డితో రహస్య ఒప్పందం చేసుకున్న చంద్రబాబు**

**హంద్రీనీవాను 11 వేల క్యూసెక్కులకు పెంచాలి...సీమకు ద్రోహం చేసి చరిత్రహీనులుగా మిగిలిపోవద్దు**

**బనగానపల్లె ఆగస్టు 4 పల్లె సాక్షి :** బనగానపల్లె మండలము రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా నంద్యాల జిల్లాలోని గోరుకల్లు రిజర్వాయర్, అవుకు టన్నెల్, రిజర్వాయర్‌ను నంద్యాల జిల్లా వైసీపీ నేతలతో కలిసి పరిశీలించిన నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు రామ్ భూపాల్ రెడ్డి మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి మాజీ మంత్రి శైలజ నాథ్ రెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా అనంత వెంకటరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ అంటేనే కరువు ప్రాంతం. 1996లో చంద్రబాబు గాలేరునగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు శంకుస్థాపన మాత్రమే చేశారు. పనులను ముందుకు తీసుకెళ్లలేదు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు.చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో హంద్రీనీవా, గాలేరునగరి, వెలిగొండ పూర్తి చేసి ఉంటే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ మేరకు మనకు నికర జలాలు అందేవి.వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాకే సాగునీటి ప్రాజెక్టులు పరుగుపెట్టాయి. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 44 వేల క్యూసెక్కులకు పెంచిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిది. వైఎస్ చలవతోనే హంద్రీనీవా పనులు శరవేగంగా సాగాయి.వైఎస్ఆర్ కృషితోనే 2012 నుంచి కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా వస్తున్నాయి. హంద్రీనీవా తొలి దశ పనులతో పాటు రెండో దశలో 75 నుంచి 80 శాతం పనులు వైఎస్‌హయాంలోనే పూర్తయ్యాయి. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ప్రాజెక్టులను పట్టించుకోలేదు హంద్రీనీ వాగాలేరు నగరి, తెలుగుగంగడిస్ట్రిబ్యూటరీలను





పట్టించుకోలేదు. ఆయకట్టుకు నీరందించలేదు ఈ రోజు హంద్రీనీవా కోసం వంద రోజుల్లో రూ.3800 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. తొలి దశ పనులను 3850 క్యూసెక్కులకు పెంచామని చెబుతున్నా వాస్తవానికి 2700 క్యూసెక్కులు కూడా రాలేదు. రెండో దశలో లైనింగ్ పేరుతో దోపిడీ చేశారు.రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల గ్రేటర్ రాయలసీమ జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుంది. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చేసుకున్న రహస్య ఒప్పందం కారణంగా సీమ ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టుపెట్టారు.శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 780 అడుగల నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులకు నీళ్లను మళ్లిస్తోంది. అయినా చంద్రబాబుకు పట్టడం లేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే మనం కూడా తక్కువ సమయంలో ఎక్కువ నీళ్లను తీసుకెళ్లవచ్చు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఎన్జీటీ అనుమతి లేదని చంద్రబాబు సాకులు చెబుతున్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి ఆయనకులేదురాయలసీమలో పుట్టిన చంద్రబాబు రాజకీయంగా ఎంతో ఎదిగారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. కానీ ఆయన ఎప్పుడు సీఎంగా ఉన్నా సీమకు ద్రోహమే చేస్తున్నారు. తక్షణం రాయలసీమ లిఫ్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు హంద్రీనీవాను 11 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచాలి. రాయలసీమలోని ప్రజాప్రతినిధులు కూడా తమ గళం విప్పి చంద్రబాబుపై ఒత్తిడి తీసుకురావాలి. లేనిపక్షంలో మీరంతా చరిత్రహీనులుగా నిలిచిపోతారు. ఈ కార్యక్రమంలోశిల్పా చక్రపాణి రెడ్డి గంగుల బ్రిజేంద్ర రెడ్డి , శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి నందికొట్కూరు అసెంబ్లీ ఇంచార్జ్ దార సుధీర్ , పీపీ నాగిరెడ్డి ,బుడ్డ శేషా రెడ్డి ,కాటసాని ప్రసాద్ రెడ్డి చల్లా విఘ్నేశ్వర రెడ్డి కాటసాని ఓబుల్ రెడ్డి ,కాటసాని తిరుపాల్ రెడ్డి ,గుండం సూర్యప్రకాశ్ రెడ్డి ,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవిరెడ్డి వైఎస్సార్సీపీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### 120 మైక్రాల కంటే తక్కువగా ఉన్న

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం

**మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి**

**ఎమ్మిగనూరు ఆగస్టు 4 పల్లె సాక్షి** కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించుటలో భాగంగా హోటల్



లను, కిరాణా షాపులను తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా నిషేధిత ప్లాస్టిక్ వాడకూడదని, నిషేధిత ప్లాస్టిక్ వాడినట్లయితే జరిమానాలు విధించబడతాయని అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ క్యాన్సిల్ చేయబడతాయని కమిషనర్ గారు తెలియపరిచారు. అలాగే సింగిల్ న్యూస్ ప్లాస్టిక్ వల్ల అనేకమైన నష్టాలు ఉన్నాయని తెలుపుతూ అత్యంత భయంకరమైన క్యాన్సర్ మహమ్మారి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించడం వలన వస్తుందని అందరి తెలుసుకొని , సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించడం అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు పట్టణంలోని వీధి వ్యాపారస్తులందరూ మరియు వాణిజదారులు తప్పక నియమ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎన్విరాన్మెంటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి కుటుంబానికి సంక్షేమం

**మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి**

**బనగానపల్లె ఆగస్టు 4 పల్లె సాక్షి** బనగానపల్లె నియోజకవర్గంలో సంజామల మండలం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమంపై ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసిన మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించిన మంత్రి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను స్వయంగా వివరించిన మంత్రి ప్రజలతో మమేకమై సాధకబాధకాలను తెలుసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి సక్రమంగాఅందుతున్నాయా అనే విషయంపై ఆరా తీసిన మంత్రి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారుల ద్వారా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# మాదిగల అండ మందకృష్ణ మాదిగ : ఎమ్మార్పీఎస్

## పెద్దకడబూరులో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమీక్ష సమావేశం..

**ముఖ్య అతిథులుగా హాజరయిన కర్నూలు జిల్లా ఇన్చార్జ్ దుమ్ము చిన్న మాదిగ,జిల్లా కో ఇన్చార్జ సుభాష్ చంద్ర మాదిగ..**

**నియోజకవర్గ ఇన్చార్జ్ ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ..**

**పెద్దకడబూరు ఆగష్టు 04 (పల్లెసాక్షి):**







మాదిగల అండ దళితుల గొంతుక ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇంచార్జి దుమ్ము వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం పెద్దకడబూరులో మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యం పి యువరాజు మాదిగ అధ్యక్షతన జరిగిన మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కర్నూలు జిల్లా ఇన్చార్జ్ దుమ్ము చిన్న మాదిగ,కో ఇన్చార్జ్ సుభాష్ చంద్ర మాదిగ,నియోజకవర్గ ఇన్చార్జ్ ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ,కో కన్వీనర్ కొట్టాల జయన్న మాదిగ,కౌతాలం అధ్యక్షుడు ఆనంద్ మాదిగ,కోసిగి మండల అధ్యక్షుడు సామేలు మాదిగ,కౌతాలం ఎంఎస్ పీ.అధ్యక్షుడు కె.శంకరప్ప మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె.సురేష్ మాదిగ,మండల కన్వీనర్ బి.రాజు మాదిగ మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో మాదిగలకు ఎక్కడ ఏవిధమైన దాడులు దౌర్జన్యాలు జరిగినా మొదటగా స్పందించి అండగా నిలిచేది దండోరా ఉద్యమ అధినేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని వారు తెలిపారు.ప్రస్తుత భారతదేశంలో సామాజిక ఉద్యమాల చరిత్రలో దళితుల పక్షాన ప్రశ్నిస్తున్న గొంతుక ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దండోరా ఉద్యమ అధిపతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని గత ముప్పై సంవత్సరాల నుండి చుండూరు కారంచేడు ఉద్యమాలు మొదలుకొని నేటి సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి దళిత క్రైస్తవుల పై సుప్రీం కోర్టు ఆర్డర్ దళిత ఆడబిడ్డల పై దాడులు దళిత రాజకీయ నాయకులపై దాడులు,గ్రామాలలో మాదిగలపై దాడులను ఖండిస్తూ గ్రామ స్థాయి నుండి డిల్లీ వరకు పోరాటాలు చేస్తున్న ఏకైక నాయకుడు ఏకైక సంస్థ ఎమ్మార్పీఎస్ అని నాయకులు తెలిపారు.నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలోనూ మూడు మండలాలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో దండోరా ఉద్యమాన్ని తిరిగి ప్రజా ఉద్యమాలను ఉదృతం చేసే క్రమంలో భాగంగా గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ కమిటీలను వేయడం అనుబంధ సంఘాల కమిటీలను వేయడం మహిళా సమాఖ్య కమిటీలను వేయడం విద్యార్థి సమాఖ్య కమిటీలను వేయడం తక్షణ కర్తవ్యం అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కోసిగి మండల నాయకులు ప్రకాష్ ,హనుమంతు జీవన్ కుమార్,కౌతాలం మండలం నాయకులు లింగలదిన్నె నాగరాజు,కామవరం తిమోతి, జుమ్మాలదిన్నె రాజు,జె. కుమార్, జంపాపురం.ప్రకాష్,వివిధ గ్రామాల అధ్యక్షులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# తక్కువ కాలం కలిగిన పంటలపై రైతులకు అవగాహన

## రైతులకు పోలాలో ప్రత్యేక అవగహన కల్పిస్తున్న దృశ్యం..మండల వ్యవసాయధికారి సుచరిత

**పెద్దకడబూరు ఆగష్టు 04 (పల్లెసాక్షి):** పెద్దకడబూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో ఎల్లినో ప్రభావం మీద అవగాహన సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం చిన్న కడుబూరు, తారాపురం, నౌలేకల్, బసలదొడ్డి గ్రామాలలో వంటి తీవ్ర ఎల్లినో ప్రభావాన్ని ఎదుర్కొంటున్నట్లు ప్రకటించబడిన గ్రామాల్లో వివిధ పంటలను సందర్శించి రైతులతో ముఖాముఖి చర్చించడం జరిగింది.వర్షాలు ఆలస్యమైన ఈ సమయంలో ఏ.ఏ పంటలను వేసుకోగలము అనే అంశాలపై రైతులను సన్నద్ధం చేయడం జరిగింది.ఆగస్టు చివరి వారం వరకు వర్షాలు ఆలస్యం అయితే తక్కువ కాల పరిమితి కలిగిన పంటలైన అలసందలు,పెసలు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు వంటి చిరుధాన్యాలని మరియు పప్పు ధాన్యాల పంటలను వేసుకొని రైతులు తమ పొలాలను ఖాళీగా ఉంచకుండా తదుపరి రబీలో సన్నద్ధమవ్వాల్సిందిగా కోరడం జరిగినది.ప్రస్తుతం పొలాల్లో ఉన్నటువంటి పత్తి,మిరప,ఉల్లి మరియు వేరుశనగ వంటి పంటలలో వివిధ సమస్యలపై







చర్చించడం జరిగింది.పత్తిలో మెగ్నీషియం సల్ఫేట్ 1 % వంటి మందులను ఆకులపై పిచికారి చేసి మెగ్నీషియం పోషక లోపాన్ని సవరించుకోవలసినదిగా రైతులకు తెలియజేయడం జరిగింది.వర్షం రాక పంట గెడస బారి ఉన్నచోట పంట కీలక దశల్లో ఉన్నప్పుడు పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని 5 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి ఒక ఎకరా కి పిచికారి చేయాలి.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము నంద్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.శివరామకృష్ణ,డాక్టర్ ఎస్.ఐషా పర్వీన్ మరియు ఎస్.రమాదేవి,కెవికె బనవాసి, శాస్త్రవేత్త డాక్టర్ టీ.శ్రీచందన, మండల వ్యవసాయ అధికారులు జి.సుచరిత మరియు ఆర్ బి కే సిబ్బంది, గ్రామ నాయకులు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ యం.జి.నరసన్న,కోస్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కలగట్ల లక్ష్మన్న,జనసేన పార్టీ గ్రామ నాయకులు మహాదేవ్,మరియు వివిధ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డు మార్గం భయం భయం...

## చూసి చూడనట్లు స్పందించని అధికారులు

**కోసిగి టుడే (పల్లె సాక్షి) ఆగస్టు 04** : మేజర్ పంచాయతీ కోసిగి టౌన్ పరిధిలోని వైఎస్ఆర్ సర్కిల్ నుండి ఉరుకుంద ఆర్చి వరకు ఉన్నటువంటి రోడ్డు మార్గం పై అడుగు






లోతు గుంతలు పడి వర్షపు నీరు నిండుకుని కోసిగి మండలం చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చేది వాహనదారులు,ప్రజలు ఈ రోడ్డు మార్గం వెళ్లే వాళ్ళు ఇబ్బందినీ ఎదుర్కొంటున్నారు. శ్రావణమాసం సమీపిస్తుదం దంతో ఈ రోడ్డు ఇలా ఉండడంతో భక్తులు,ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు..

# ప్రైయివేటు విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి

## విద్యార్థి యువజన సంఘాలు వినతి

**పెద్దకడబూరు ఆగష్టు 04 (పల్లెసాక్షి):** పెద్దకడబూరు మండలంలో ఉన్న అన్ని ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన



సంఘం,మరియు డి ఎస్ వై ఎ,ఆర్ వి ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ గీతా ప్రియదర్శినికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు నరసన్న యాదవ్,వెంకటేష్ పోతులపాడు నాగరాజ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా తరగతి గదులను రేకుల షెడ్లలో నిర్వహిస్తూ విద్య బోధనా ఆట స్థలంలో వర్షపు నీటితో జలమయం అవుతున్న యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు,అదే విధంగా (పుస్తకాల పేరుతో)పాఠ్యపుస్తకాలను అంగటి సరుకులు వలె వేల రూపాయలుకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధనను అందిస్తున్న విద్యాధికారులు మామూలకు అలవాటు పడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే జిల్లా విద్యాధికారులు స్పందించి తనిఖీ నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉన్నాముని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మాణిక్య రెడ్డి,హరికృష్ణ, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.


# బడి బస్సులో ప్రయాణికులు కాకుండ కేవలం విద్యార్థులకు మాత్రమే అనుమతి ఇవ్వాలి

**సమస్య పై ఫిర్యాదు చేయడానికి వెళ్తే అందుబాటులో లేని డిపో మేనేజర్**

**నిరసనగా డిపో మేనేజర్ రూమ్ తలుపులు మూసి వినతిపత్రం అందచేసిన**

**ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రదీప్**

**పెద్దకడబూరు ఆగష్టు 04 (పల్లెసాక్షి):** పెద్దకడుబూరు నుంచి ఆదోని కి వెళ్లే బడి బస్సులో ప్రయాణికులు కు కాకుండ గా కేవలం విద్యార్థులు కు మాత్రమే కేటాయించలి అని ఆర్




పి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రదీప్, డివిజన్ అధ్యక్షులు రోషన్ మంగళవారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమస్య పై డిపో మేనేజర్ కి ఫిర్యాదు చేయడానికి వెళ్తే మేనేజర్ అందుబాటులో లేరు అని వినతిపత్రం తీసుకోడానికి కూడా కార్యాలయం సిబ్బంది లేరు అని దింతో వారు మేనేజర్ రూమ్ కి తలుపులు వేసి నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందచేశారు.నిత్యం పెద్దకడుబూరు మండలం నుంచి దాదాపు వంద మంది పైగా విద్యార్థులు పై చదువులు కోసం ఆదోని వస్తుంటారు అని వారికీ కేటాయించిన బడి బస్సు లో ప్రయాణికులు ఎక్కి కూర్చువడం తో బస్సు లో విద్యార్థినిలు, విద్యార్థులు నిల్చొనే వస్తున్నారు మరి కొంత మంది విద్యార్థులకి స్థలం లేకపోవడం తో ఫుట్బాత్ పై ప్రమాదకరంగా నిల్చొని వస్తున్నారు కావున ఇప్పటికి అయినా డిపో మేనేజర్ స్పందించి విద్యార్థులు కు కేటాయించిన బడి బస్సు లో కేవలం విద్యార్థులు కు మాత్రమే ప్రయాణించేలా చూడాలి అలాగే ప్రయాణికులు కోసం మరుకో్క బస్సుని కేటాయించాలి వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు రోషన్,లక్ష్మణ్,నబి,రామకృష్ణ, సిద్రమాన్ విద్యార్థులు తదితరులు పాల్గున్నారు.

# ఆర్టీసీ డిపోలో రెండు కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూర్ ఆగస్టు 4 పల్లె సాక్షి :** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో రెండు కొత్త బస్సు సర్వీసులను ఎమ్మిగనూరు





ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభించిన సర్వీసుల్లో ఎమ్మిగనూరు – విజయవాడ సూపర్ లగ్జరీ బస్సు మరియు ఎమ్మిగనూరు -- ఆదోని పల్లెవెలుగు బస్సు ఉన్నాయి. ఏపీఆర్ఎస్ మరియు ఏపీఆర్జేసీ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ఈ సర్వీసులను అందు బాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగు ణంగా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రైతులు మరియు సాధారణ ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. – అలాగే ప్రజల నుంచి వచ్చే అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా కొత్త బస్సు సర్వీసులు, మెరుగైన రూట్లు, ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, టీడీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కౌలు కార్డులు తప్పనిసరిగా పొందాలి

**ఉయ్యాలవాడ, ఆగస్టు 4: (టుడే పల్లె సాక్షి)** : కౌలు రైతులు కౌలు కార్డులు తప్పనిసరిగా పొందాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం



మండలంలోని బోడెమ్మనూరు, పెద్దయమ్మ నూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 15వ తేదీ వరకు పంటల బీమా చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల సాగు చేసిన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం

## మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బడగనపల్లె ఆగస్టు 4 పల్లె సాక్షి :** బనగానపల్లె మండలం రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యాలయం ఆదేశాల మేరకు బనగానపల్లె వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నందు మెగా డీఎస్సీలో జరిగిన





అవకతవకలు, అక్రమాలపై విద్యార్థి, యువజన విభాగం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భం గా కాటసాని రామిరెడ్డి మా ట్లాడుతూ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి వర్గాన్ని మోసం చేసినట్లుగానే, ఇప్పు డు మెగా డీఎస్సీ పేరుతో లక్షలాది మంది నిరుద్యోగ యువత, విద్యార్థుల భవి ష్యత్తుతో చెలగాటమాడు తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మెగా డీఎస్సీ నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారుమెగా డీఎస్సీ అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాలు వెనక్కి తగ్గవని, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు, ర్యాలీలతో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారుఅలాగే, మెగా డీఎస్సీలో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ రిలే నిరహార దీక్షలు మరియు ఈ నెల6. 7. 8. 9 వ తేదీన విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ యువతతో కలిసి భారీర్యాలీనిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, విద్యార్థి సంఘాల నాయకులు, బనగానపల్లె నియోజకవర్గ యువత, మెగా డీఎస్సీ అభ్యర్థులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యల పాల్గొని మెగా డీఎస్సీ బాధితులకు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకుడు కర్ర హర్షవర్ధన్ రెడ్డి గుండం సూర్యప్రకాష్ రెడ్డి అత్తర్ జావీద్ హుస్సేన్ బివి నాగార్జున రెడ్డి జనార్దన్ రెడ్డి అంబాటి రవికుమార్ రెడ్డి జిల్లెల్ల శంకర్ రెడ్డి నీలి శ్రీనివాసులు మెట్టపల్లి రమణ జీటీ వెంకటరామిరెడ్డి తోట బుచ్చిరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటికీ అభివృద్ధి – ప్రతి కుటుంబానికి సంక్షేమం

## టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ

**పెద్దకడబూరు ఆగష్టు 04 (పల్లెసాక్షి ):** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు సాగుతోంది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు నేరుగా చేరవేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని పెద్దకడబూరులోనే మంగళవారం యూనిట్ ఇంచార్జి తలారి అంజి ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ పనితీరును వివరిస్తున్నారు. ప్రతి ఇంటికి కూటమి రెండేళ్ల ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు అందించిన ప్రతి సంక్షేమ పథకాన్ని గురించి స్పష్టంగా వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం



అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,రైతుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు,మహిళలు,యువత,విద్యార్థులు, వృద్ధుల కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించి,ప్రజల అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తుమని తెలిపారు."ప్రజలతోనే ప్రభుత్వం -- ప్రజా సేవే మా ధ్యేయం"అనే లక్ష్యంతో ప్రతి కుటుంబానికి చేరువై,అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా నిరంతరం కృషి చేస్తుందని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మీసేవ తలారి ఆంజినే యలు, డి.మల్లికార్జున,కోస్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న కార్తికేయ, డీలర్లు యం.ఆదాము, జి.ఆశన్న, పెద్ద హనుమంతు, యం.రాము, జి.మల్లికార్జున,జి. బుడ్డన్న, సుధాకర్, సందీప్, గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com